# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 8 జనవరి 2024 | 8 పేజీలు


## ఓదెల రైల్వే స్టేషన్ లో సౌకర్యాల కల్పనకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి



2లో...



## కొత్త సర్కారు
# కరుణించేనా

### గొర్రెల పంపిణీ పథకం ఉడినట్లేనా

### రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు విలవిల

### బ్యాంకుల్లోనే మూలుగుతున్న కోట్ల రూపాయలు

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ఆరేళ్ళు గడుస్తున్నా.. అసంపూర్తిగానే జీవాల పంపిణీ కార్యక్రమం ఆగిపోయింది. రెండో విడత గొర్రెల కోసం అనేకమంది లబ్ధిదారులు తమ కాంట్రిబ్యూషన్ కింద డిడీల రూపేనా వేలాది రూపాయలను ప్రభుత్వానికి చెల్లించారు. తొమ్మిది నెలలు గడిచిపోతున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం అటకెక్కినట్లే కనిపిస్తుంది.

2 లో..

## ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి

వివరాలు 2 లో..



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం రోజు కలెక్టరేట్‌లోని డిస్ట్రిక్ట్ మానిటరింగ్ సెల్, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన డేటా ఎంట్రీ పని తీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు డేటా ఎంట్రీ సూక్ష్మంగా తప్పులు లేకుండా అప్‌లోడ్ చేయాలని అన్నారు.

5 లో..

## ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



# దవాఖానకు దారేదీ

8 లో..




- ప్రారంభించిన సేవలకు దూరం - స్థానికులకు అందని మెరుగైనా వైద్యం

- పట్టించుకోని అధికారులు

# ప్రజా పాలన ధరఖాస్తుల డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి





**మొదటి పేజి తురువాయి..**

జిల్లాలోని 383 గ్రామ పంచాయతీలు,ఐదు మున్సిపల్ 134 వార్డులలో మొత్తం 3,24,532 అభయహస్తం ధరఖాస్తులు రావడం జరిగాయని,వాటన్నిటినీ ప్రభుత్వ ఆదేశాల మేరకు డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.డేటా ఎంట్రీ కోసం 542 కంప్యూటర్‌లు,ల్యాప్‌టాప్‌లను సమకూర్చడం జరిగిందని,రెండు షిఫ్ట్‌ల వారీగా డేటా ఎంట్రీకి ఆపరేటర్స్‌లను నియమించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహమూర్తి,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, మున్సిపల్ ప్రత్యేక అధికారి నరేష్, మున్సిపల్ కమీషనర్ అనిల్‌బాబు, జగిత్యాల పట్టణ తహశీల్దార్ వర్ధానం,డివిజనల్ పంచాయతీ అధికారులు కనకదుర్గ, శంకర్, జగిత్యాల గ్రామీణ ఎంపిడివో రాజేశ్వరి, హౌసింగ్ డిఈ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్కారు కరుణించేనా

**మొదటి పేజి తురువాయి..**

గత ప్రభుత్వం అక్టోబర్ మాసంలో గొర్రెల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడానికి కసరస్తు చేస్తున్న తరుణంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. ఫలితంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం అర్ధాంతరంగానే ఆగిపోయింది. ఇటీవల నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత తొమ్మిది నెలల క్రితం డీడీల రూపేనా చెల్లించిన వేలాది రూపాయలు బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయే తప్ప తమ గోస పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. కాగా రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు కొట్టుమిట్టాడాల్సిన దుస్థితి నెలకొన్నది. జీవాల పంపిణీ కార్యక్రమం నాడు అడుగుల ముందుకు ఆరడుగుల వెనుకకు అన్న చందంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఉపెన్నికలు వచ్చినా అక్కడ పాలకులకు గుర్తు వచ్చేది ఈ గొల్ల కురుమల సామాజిక కుటుంబాలే.. ఒక్కసారి మాట ఇస్తే తప్పరని భావించిన పాలకులు గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న మహోన్నతలక్ష్యంతో 2017 సెప్టెంబర్ 2న జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏడాదిలోపే జీవాల పంపిణీ కార్యక్రమాన్ని ముగించాలని ప్రభుత్వం తొలుత భావించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారులు అలసత్వం, నేతల నిర్లక్ష్యంతో ఆరు సంవత్సరాలు గడిచిపోయిన గొర్రెల పంపిణీ అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం గతంలో ఉన్న యూనిట్ ధరను పెంచుతూ మార్గదర్శకాలను జారీ చేసింది. యూనిట్ కాస్ట్ 1లక్ష, 75 వేలుగా నిర్ణయించింది. లబ్ధిదారుని వాటాగా రూ.43,750 నిర్ణయించగా ప్రభుత్వం నుంచి ఒక లక్ష 31 వేల, 250 లబ్ధిదారులకు అందాల్సి ఉంది ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేసే జీవాల కాపరులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజాపాలనపై కోటి ఆశలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజాలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో భాగంగా ప్రాజాస్వామిక పరిపాలన కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. డిసెంబర్ 28 నుండి జనవరి ఆరు వరకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టగా ఆరు గ్యారంటీల అభయహస్తం కోసం ప్రజల నుండి అనూహ్యంగా ప్రభుత్వానికి దరఖాస్తులు అందాయి. ఆరు గ్యారంటీల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోగా తెలంగాణ ప్రజలు దరఖాస్తులపై కోటి ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ ప్రజల నుండి ప్రజాపాలనపై విశేష స్పందన లభించింది. కాగా దరఖాస్తు గడువును పొడిగించాలని ప్రజల నుండి వినతులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రజల విజ్ఞప్తి మేరకు నాలుగు నెలల తర్వాత మరల ప్రజాపాలన నెరవేరుస్తామని సీఎంతో సహా మంత్రులు వెల్లడించారు. కాగా తెలంగాణలో గత పది సంవత్సరాలుగా రేషన్ దారుల కోసం ఎదురుచూసిన నిరుపేద కుటుంబాలు గూడులేని నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లుకోసం ఎక్కువగా దరఖాస్తులు చేసుకున్నారు. గృహలక్ష్మి పెన్షన్ల కోసం ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కాగా ప్రభుత్వం దగ్గరికి చేరిన ప్రజల దరఖాస్తులను జనవరి 8 నుంచి 17 వరకు ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రజల దరఖాస్తుల పరిష్కారం దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీల అమలు కోసం సంతకం చేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామిని సీఎం రేవంత్‌రెడ్డి నెలబెట్టుకున్నారు. వంద రోజులలో మిగతా నాలుగు గ్యారంటీలను అమలు పరుస్తానని సీఎంరేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా గత డిసెంబర్ 6వ తేది నుండే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఏర్పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి పదిలక్షల వరకు పెంపు పథకాలను అమల్లోకి తెచ్చింది. మిగతా గ్యారంటీలలో రూ.500లకే గ్యాస్ సిలెండర్, మహాలక్ష్మి పథకంలో భాగంగా 2500 సహాయం, 2000 పెన్షన్ సహాయాన్ని 4వేలకు పెంచడం రేషన్ కార్డులు, రైతు భరోసాలాంటి హామీలను ఇచ్చిన ప్రభుత్వం 1,25,84383 దర ఖాస్తులు వచ్చిన దరఖాస్తుదారుల సమస్య లను పరిష్కరించే దిశగా శరవేగంగా పావులు కదుపు తుంది. ప్రజల నుండి ప్రజాస్పందనను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లోకల్ బడీ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రీమతి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ మంత్రులు, గ్రామ సభలలో ఇప్పటికే ప్రక టించారు. దరఖాస్తు చేసుకున్న తెలంగాణ ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్య ంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ప్రకటించి రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ధరణిని రద్దు చేసి రైతుబందులో మార్పులు తీసుకు రావాలని తెలంగాణ ప్రభుత్వం యోచి స్తుంది. ముఖ్యంగా గ్రామాలలో ఇప్పటికే గత పది సంవత్స రాలుగా ఇల్లులేని నిరుపేదలకు ఎన్నికల ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ఇస్తామని ప్రకటించామన్న విష యం విధీతమే కాగా గ్రామాలలో గుడిసెలను కూల్చేసి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు వస్తాయని ఆశలు పెట్టుకోగా గృహలక్ష్మి పథకాలను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి అదే పథకం క్రింద ఇందిరమ్మ ఇండ్ల పేరుతో రూపాయలు ఐదు లక్షలు ఇస్తామని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడం కోసం ప్రజలు సిద్ధం అవుతున్నారు. ప్రజాపాలనను కొనసాగిస్తూనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజాపాలన చివరి రోజు ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, నియోజకవర్గాల ఆయా ఎమ్మెల్యేలు గ్రామ సభలలో ప్రజలకు హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో సైతం భారీగానే ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలనపై గంపెడు ఆశలు పెట్టుకున్న ప్రజల కోరికలు తీరుతాయో లేదో వేచి చూడాల్సిందే.

# మల్లన్న ఆలయ కమిటీని కొనసాగించాలి

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయ పునరుద్దరణ కమిటీని నియమిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆధారంగా కొనసాగించాలని ఆ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని,అధికారులను కోరారు.గత ప్రభుత్వం ఆలయ కమిటీని నియమిస్తూ 6వ తేదీ అక్టోబర్ 2023న జీవో నెంబర్ జి2,11093,2023,డిటి 27,09,2023న ఇచ్చిన ఉత్తర్వుల కాపీని ఆదివారం ఈవోకి అందించాలని వెళ్లినట్లు సభ్యులు తెలిపారు. కార్యాల యంలో ఈవో అందుబాటులో లేనందున చరవాణిలో ఆయనతో మాట్లాడగా అట్టిజీవో ఉత్తర్వులు తమకు అందలేదని తమ టేబుల్‌పై పెట్టమని చెప్పినట్లు వారు తెలిపారు.సంవత్సర కాల పరిమితితో ఎండో వెంట్ ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని సభ్యులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.జాతర సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా ప్రభుత్వం, అధి కారులు చొరవ తీసుకొని కమిటీని కొనసాగించాలని సభ్యులు కోరారు. కార్య క్రమంలో మజ్జిగ జైపాల్,మందపురి రాజబాబు,మాడిశెట్టి లక్ష్మణ ్,గొక రాజు, అబర్ల సాయిలు,పొన్న వీరాస్వామి,నల్లబెట్ట చిన్న రాజు తదితరులు ఉన్నారు.

### ఓదెల రైల్వే స్టేషన్ లో సౌకర్యాల కల్పనకు

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్ ప్రముఖ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానం కేంద్రానికి నిలయమని, ఈ స్టేషన్ లో భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు హాల్టింగ్స్ సౌకర్యం కల్పిస్తూ స్టేషన్ లో సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతూ బిజెపి సీనియర్ నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. 12వేల జనాభా కలిగిన ఈ గ్రామంలోని దేవస్థానానికి వివిధ రాష్ట్రాల నుండి నిత్యం భక్తులు దర్శనార్థం వస్తుంటారని, వారికి ఏకైక ప్రయాణ సౌకర్యం రైల్వే మాత్రమేనని వారు తెలిపారు. అంతేకాకుండా కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్ మూడు మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులకు ఈ స్టేషన్ ఒక ముఖ్య కేంద్రమని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రైల్వే స్టేషన్ లో ఫ్లాట్ ఫాం పైన షెడ్స్ లేవని, అనౌన్స్‌మెంట్ సౌకర్యం లేదని, సరియైన టాయిలెట్స్ గాని మంచినీటి సౌకర్యం గాని లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్ లో టికెట్స్ కంప్యూటర్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని, ప్రయాణికుల విశ్రాంతి కొరకు అన్ని హంగులతో భవన నిర్మాణం చేయాలని, స్టేషన్ సమీపంలోనే గ్రామస్థుల నివాసాలు నెలకొన్నందున ఫ్లైఓవర్ నిర్మించాలని వారు కోరారు. దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్ గుండా ప్రయాణించే పెద్దపల్లి తిరుపతి ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్, జిటి ఎక్స్‌ప్రెస్ లాంటి వివిధ సూపర్ ఫాస్ట్ రైళ్ళకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కృష్ణమాచారి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బియ్యం ధరలకు బెంబేలెత్తుతున్న సామాన్యులు

***ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :***

ఖరీఫ్ సీజన్‌లో బియ్యం ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. సన్న రకం బియ్యం కొనాలంటే మధ్య తరగతి కుటుంబీకులకు ఇబ్బందికరంగా ఉంది. అటు పాతవి, ఇటు కొత్త బియ్యం సన్న రకం ధరలు ఊహించనరీతిలో పెరగడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వానాకాలం సీజన్‌లో అకాల వర్షాలు, తెగుళ్ల కారణంగా సన్న రకం వడ్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. ఈ సంవత్సరం బియ్యం ధరలు పెరుగడానికి ప్రధాన కారణం ధాన్యం దిగుబడి తగ్గిపోవడమేనని తెలుస్తుంది. సన్న రకం వరి ధాన్యం దిగుబడి తగ్గిపోవడంతో క్వింటాలు వడ్ల ధర రూ. 2500 ల వరకు పలుకుతుంది. దీనితో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సన్న రకాల వడ్లను అమ్మడం లేదు. సన్న రకాలైన జై శ్రీరాం, హెచ్‌ఎంటీ, బిపిటి వంటి సన్న రకం ధాన్యం దిగుబడి తగ్గడంతో మిల్లర్లు, బియ్యం వ్యాపారులు అధిక ధరలు పెట్టి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తున్నారు. కొంత మంది మిల్లర్లు, బియ్యం వ్యాపారులు సన్నాలను బియ్యం చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. సన్న రకం ధాన్యం దిగుబడి తగ్గడంతో వ్యాపారులు కొత్త బియ్యం, పాత బియ్యం రేట్లు అధిక మొత్తంలో పెంచారని ప్రజలు అంటున్నారు. బీపీటి 5204 కొత్త బియ్యం ప్రస్తుతం మార్కెట్‌లో నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 4 వేల నుండి 4,500 ల వరకు అమ్ముతున్నారు. పాత బిపిటి బియ్యం సైతం నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 5200 ల నుండి రూ. 5600 ల వరకు విక్రయిస్తున్నారు. తెలంగాణ సోనా మసూరి, ఆర్‌ఎన్‌ఆర్ రకం సన్న బియ్యం క్వింటాలకు రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారు. అలాగే సన్న బియ్యలో ఉత్తమమైనవిగా చెప్పుకునే జై శ్రీరాం బియ్యం పాతవి నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 7 వేల నుండి రూ. 7,600 ల వరకు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. అలాగే జై శ్రీరాం కొత్తవి క్వింటాలుకు రూ. 6 వేల నుండి రూ. 6,400 ల వరకు అమ్ముతున్నారు. అలాగే హెచ్‌ఎంటి రకం బియ్యం పాతవి క్వింటాలుకు రూ. 6200 లు, పాతవి క్వింటాలుకు రూ.7 వేల వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
ధనుర్మాస ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవమును పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఇల్లెందుల కృష్ణమాచారి సుజాత తమ స్వగృహములో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు లింగాపూర్ గన్నారం నరసింహాచారి వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా జరిపారు. ఇట్టి పూజలో మహిళ భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని గోదాదేవి రంగనాథుల కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## కరాటే బెల్ట్ పరీక్షా కేంద్రంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
జెకెఎఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ ఆధ్వర్యంలో మొదటి బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వహకులు ప్రవీణ్‌కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో బండలింగాపూర్ గడి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21మంది విద్యార్థులు పాల్గొనగా మెరిట్ విభాగంలో ప్రథమ స్థానంలో మహిత, ద్వితీయ స్థానంలో శ్రీహర్షిణి, మనితేజ్, తృతీయ స్థానంలో అక్షయలు ప్రతిభ కనబరిచారు. ఈమేరకు ప్రవీన్‌మాస్టర్ మాట్లాడుతూ ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరక మానసిక వికాసానికి ఉపయోగపడుతుందని, విద్యార్థులు, యువత ఆసక్తితో ఇట్టి విద్యను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు నవీన్, విశ్వతేజ, హర్షవర్ధన్, కరాటే విద్యార్థులు రాజేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపి సమక్షంలో పులువురు బిజెపిలో చేరిక

మల్లాపూర్ - ప్రభాతవార్త :
మల్లాపూర్ మండల బిజెపి మండలాధ్యక్షుడి గోపిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వాల్గొండ గ్రామానికి చెందిన క్యాతం రాజేంధర్‌రెడ్డి. గడ్డం మహేంధర్‌రెడ్డి, దండవేణి లక్ష్మణ్, కోట రమేష్ ఆదివారం నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బిజెవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు, లవంగ శ్రీను, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలతో పాటు శ్రీదేవి, భూదేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి శోభయాత్ర నిర్వహించారు. ఆదివారం ఉదయం గణపతి హోమం, మూల విరాట్‌కు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ బొడిగె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెంకటేశ్వర మణికంఠ ఆలయం వార్షికోత్సవంలో బాగంగా ఆదివారం రాత్రి వెంకటేశ్వర శర్మ సమక్షంలో మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించబడునని భక్తులు అధికా సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, అర్చకులు చరణ్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, కమిటి సభ్యులు బొడిగె వెంకన్న, సింహచలం హరికృష్ణ,మునిగాల సుధాకర్ గౌడ్, నలుమాచు రామకృష్ణ, ఉసికె రాజశేఖర్ రెడ్డి, దండే సత్యానందం, పోరండ్ల భాస్కర్, పోతురాజు, మేడి మల్లేశం, మామిడాల నిరంజన్, వెల్మ విజయేందర్ రెడ్డి, ఎన్నం మునిందర్, పిట్టల సత్యం, పిట్టల మల్లేశం, సాయిచందు, సురేష్, బుర్ర కృష్ణ, కనకం సాగర్, ఉలగొత్తుల రవి, మధుకర్, కొత్తూరు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన బండారి సంపత్ తల్లి పరమపదించడంతో కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. వారివెంట మల్లన్నపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి కృష్ణ, బండారి ఆంజనేయులు, దుర్గం సాగర్, బండారి తరుణ్, దుర్గం నవీన్, బండారి రాజేష్, దుర్గం చరణ్ తేజ్, అరుణ్, రాకేష్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ పద్మశాలి సుధారక సంఘం అధ్యక్షుడిగా చిలివేరి సత్యనారాయణను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకోగా...ఉపాధ్యక్షుడు గుజ్జెటి వెంకట్, కోశాధికారిగా బాస ధనుంజయ్, కార్యదర్శిగా అన్నల్‌దాసుల వివేక్‌లు ఎన్నికయ్యారు.



# నేరాలు-దారుణాలు



## స్కానర్‌కు బదులుగా రాళ్లు..!

### ఫింగర్ ఫ్రింట్ స్కానర్ బుక్‌చేసిన యువకుడు
### ప్రముఖ ఫ్లిప్కార్ట్ పార్సిల్ విప్పి చూస్తే బయట పడ్డ రాళ్లు



కోనరావుపేట,ప్రభాతవార్త:
ఆన్ లైన్‌లో ఫింగర్ ఫ్రింట్ స్కానర్ బుక్ చేయగా రాళ్లు వచ్చిన ఘటన కోనరావుపేట మండలం కనగర్తిలో చోటు చేసుకోంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొల్లూరి వికాస్ ప్రముఖ ఆన్ లైన్ కంపెనీ ఫ్లిప్కార్ట్‌లో ఫింగర్ ఫ్రింట్ స్కానర్ కోసం జనవరి 1న బుక్ చేసుకున్నాడు. 12న డెలివరి ఇస్తామని చెప్పిన ఫ్లిప్కార్ట్ ఈ నెల 7న ఆదివారం సాయంత్రం పార్సిల్ ఇంటికి చేరింది. గడువుకు ముందే 5 రోజులకు రావడంతో వికాస్ సంతోషపడ్డాడు. డెలివరీ బాయ్‌కు రూ.2718 చెల్లించి, పార్సిల్ తీసుకున్నాడు. విప్పి చూడగా, అందులో రాళ్లు బయటపడ్డాయి. మోసం జరిగిందని గ్రహించిన బాధితుడు వెంటనే డెలివరి బాయ్‌కు చెప్పి లబోదిబోమన్నాడు. ఆన్‌లైన్‌లో జరిగిన మోసానికి తనకు న్యాయం చేయాలని వికాస్ వేడుకుంటున్నాడు. అందుకే ఆన్‌లైన్‌లో సేవలు పొందే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## అనారోగ్యంతో సింగరేణి కార్మికుడు మృతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అనారోగ్యంతో సింగరేణి కార్మికుడు మృతి చెందాడు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్జీ 2 ఓసిపి 3లో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న మంచినీళ్ల స్వామి (46) బిఎంఎస్ నాయకుడు హైదరాబాద్‌లోని వెల్నేస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే బిఎంఎస్ నాయకులు తోటి కార్మికులు, స్నేహితులు వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## ఉరేసుకుని బాలుడు ఆత్మహత్య

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పద్మశాలి వీధికి చెందిన చిలువేరు ధనుష్ (18) అనే బాలుడు శనివారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ బర్పాటి రమేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతి చెందిన బాలుడు గత కొంతకాలంగా మూర్చ రోగంతో బాధపడుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందాడన్నారు. సంఘటనపై మృతుడి తండ్రి చిలువేరు రమేష్ ఆదివారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్ పేర్కొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:
మండలంలోని జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన ఏలేటి జితేందర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పరామర్శించారు.వారి వెంట కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్‌గా మండలాధ్యక్షుడిగా మురళి

మల్లాపూర్ - ప్రభాతవార్త :
ఎమ్మార్పీఎస్ మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా ఎర్ర మారుతి నియమకమైనట్లు సీనియర్ నాయకులు మాట్ల బుచ్చన్న, దయ్యల హన్మంత్, మోతె సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్ల బుచ్చయ్య, దయ్యల హన్మంత్, మోతె సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉత్తమ విద్యను అందించాలి

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు.జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాల్లోని వసతులను మెరుగుపరచడానికి ఈ సందర్భంగా అధ్యాపకులు జీవన్‌రెడ్డికి విన్నవించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అధ్యాపకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు కె.తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాస్ కోశాధికారి సిహెచ్ జైపాల్‌రెడ్డి,రాష్ట్రసంయుక్త కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాస్,కేవేణి శ్రీనివాస్, కార్యదర్శులు వి.రమేష్, బి.భాస్కర్ ఎ.సంతోష్ కుమార్, ఉపాధ్యాక్షులు బి.శ్రీహరి, ఎం.సుమన్, మహిళా కార్యదర్శులు వి.సంధ్య, ఎం.శ్రీలత, సమీనా అధ్యాపకులు, సిహెచ్ గంగాధర్,సిహచ్ సునీత, శ్రీధర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైను నమోదును పరిశీలించిన జడ్పీ కార్య నిర్వహణ అధికారి



**పెగడపల్లి - ప్రభాతవార్త :** ప్రజా పాలన సభలలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించటంతో ఆదివారం పెగడపల్లి ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును జడ్పీ కార్య నిర్వహణ అధికారి రఘువరణ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, నాయాబ్ తహసీల్దార్ విష్ణువర్ధన్, కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కేటిఆర్ కల చెదిరింది

**- అధికారం పోయినా అహంకారం పోవడం లేదు**

**- కేసిఆర్, కేటిఆర్ హామీలు ఒక్కటి అమలు కాలేదు**

**- బతుకమ్మ చీరల బకాయిలు కూడ చెల్లించలేదు**

**- సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి**




**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజల సొమ్ముతో ల్యాండ్ క్రూజర్ల వాహనాలు కొని మూడోసారి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవితో తిరగాలనుకున్న కెటిఆర్ కల చెదిరిందని అందుకే మతి భ్రమించి మాట్లాడుతున్నారని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 420 హామీలంటూ కెటిఆర్ రంకెలెస్తున్నారని అధికారం పోయిందని జీర్ణించుకోవడం లేదంటూ మండి పడ్డారు. బిఆర్ఎస్ లాగా తాము హామీలను తప్పించుకోమని శ్వేత పత్రం ద్వారా ప్రజలకు వాస్తవాలు చెప్పడం జరిగిందన్నారు. వచ్చే ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుల మాటలు కోటలు దాటాయని ప్రజల సమస్యలను పట్టించుకోకుండ ఉండడంతో ప్రస్తుతం జరిగిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులే నిదర్శనమన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల వద్దకే అధికారులను పంపి హామీలను తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. జిల్లాలో ప్రజాపాలనలో లక్షా 90 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని ఇందులో అధికంగా మహలక్ష్మీ, గృహజ్యోతి పథకాలకు భారీ స్పందన వచ్చిందన్నారు. అలాగే రేషన్ కార్డులు, పలు సొంత సమస్యలపై కూడ ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని వంద రోజుల్లో అమలు దిశగా సాగుతున్నాయని పెర్కొన్నారు. సమస్యలపై ప్రజల నుంచి భారీ స్పందన వచ్చిందంటే గత ప్రభుత్వం పాలనకు నిదర్శనమన్నారు. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిల్లో ప్రజలు ఉండేవారని గడీల పాలన వద్దకు వెళ్ళలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఊరికి నలుగురు రాజ్యమేలుతూ వారికి ఇష్టమొచ్చినవారికే పథకాలు అందేవని కెకె తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని పిల్లలు పుడితే వాటిని రేషన్ కార్డులో నమోదు చేసుకునే పరిస్థితి లేకుండ పోయిందన్నారు. కెసిఆర్, కెటిఆర్ ఇచ్చిన ఒక్క హామీ కూడ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 30 రోజుల పరిపాలనలో 72 గంటల్లో రెండు పథకాలు అమలు చేశామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు భృతి, కొందరికి దళితబందు మినహ అర్హులకు ఇవ్వలేదని ఆరోపించారు. కెటిఆర్ నేత కార్మికుల ఉపాది కోసం ఇచ్చిన బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించకుండ పెండింగ్‌లో పెట్టారని చెప్పారు. ఇచ్చిన హామీలు మర్చిపోయి అధికారం పోయిందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారం పోయినప్పటికి ఇంకా గుణపాఠం రాలేదని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారని కెకె మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామురి వనిత, ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, సీనియర్ నాయకులు ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, సూర దేవరాజ్, గడ్డం నర్సయ్య, గొనే ఎల్లప్ప, ఆడేపు చంద్రకళ, ఎల్లె లక్ష్మీనారాయణ, వంగరి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీల్లో పేరుకపోతున్న చెత్తాచెదారం

**- మున్సిపల్ సిబ్బందికి ఇబ్బందులు కల్గిస్తున్న పైకప్పులు**

**- గాంధీచౌక్‌లో వెదజల్లుతున్న దుర్వాసన**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లో ఉన్న ప్రధాన డ్రైనేజీపైన సిమెంటు బిల్లలు వేసి స్లాబ్‌మాదిరిగా చేయటంతో డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకపోయి డ్రైనేజీ నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. గాంధీవిగ్రహం పక్కన ఉన్న డ్రైనేజీని శుభ్రపర్చటానికి వీలులేకుండా దానిపైన సిమెంటు బిల్లలు వేసి స్లాబ్‌గా మాదిరిగా చేయటంతో డ్రైనేజీ నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ గుండా పట్టణంలోని దాదాపు సగాభాగం డ్రైనేజీ మురికి నీరు దీని గుండానే వెళ్లాల్సి ఉంటుంది. ఈ డ్రైనేజీ జంక్షన్ ప్రాంతంగా ఉండటంతో పాటు మూలమలుపు గా ఉన్న డ్రైనేజీపైన సిమెంటు బిల్లలు వేసుకుని స్లాబ్‌లాగా ఏర్పాటు చేసుకుని కొంతమంది చిరువ్యాపారాలు నడిపించటంతో ఈ ప్రాంతం సాయంత్రం సమయంలో రద్దీగా మారుతుంది. అదేవిధంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ చిరువ్యాపారం చేసుకునే వ్యక్తి కొంతమందికి నెలవారి మామూళ్లు ఇస్తూ ప్రధాన డ్రైనేజీపైన స్లాబ్‌వేసుకోవటంతో చెత్తాచెదారంతో ఈ ప్రాంతంలో మురికినీరు నిలచిపోతుంది. దీనితో ఈ ప్రాంతంలో ఇతర వ్యాపారస్థులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపైన మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినను పట్టించుకోవటం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు ఇక్కడ డ్రైనేజీపైన అడ్డంగా ఉన్నబండలను తొలగించి ఎప ్పటికప్పు ్పడు మురికినీటిని శుభ్రపరిచే విధ:గా చర్యలు తీసుకోవాలని గాంధీచౌక్ ప్రజలు కోరుతున్నారు.



## ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తి చెందడం అభినందనీయం

**- ఎమ్మెల్యేను మార్యదపూర్వకంగా కలిసిన ఆల్‌ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి**




**ఎలిగేడు,ప్రభాతవార్త :** నిష్ణాతులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే చింతకుంట విజయనగరం ప్రత్యేకంగా అభినందించారు.పెద్దపల్లి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పలు విషయాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయక సహకారాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిఖరి మహేందర్, కందుకూరి ప్రకాష్‌రావు, తదితరులున్నారు.

## విజయోస్తూ అని దీవిస్తూ పెన్షన్ డబ్బులను ఇచ్చిన అవ్వ

**- గెలిచిన అనంతరం మొదటిసారి రుద్రవరం వెళ్లిన ఆది**

**- అవ్వకు పట్టుచీర బహూకరించి, కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే**



**వేములవాడ, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచార సమయంలో రుద్రవరం గ్రామానికి చెందిన బొమ్మ ముత్తవ్వ అనే వృద్ధురాలు ఆది శ్రీనివాస్‌కు పెన్షన్ డబ్బులు ఎన్నికల ఖర్చుల నిమిత్తం ఇవ్వగా, ఆది శ్రీనివాస ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటిసారిగా నేడు రుద్రవరం సందర్శించారు. ఈ సందర్భంగా బొమ్మ ముత్తవ్వ ఇంటికి వెళ్లి అవ్వకు పట్టుచీర బహుకరించి, అవ్వ కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి సహించం : జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గంలో ఎటువంటి అవినీతి జరిగినా సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు అవినీతి రహిత పరిపాలన చేశారని, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా పరిపాలన కొనసాగిందని, కోరుట్ల నియోజకవర్గంలో అటువంటి పరిపాలన రావాలన్నారు. నియోజకవర్గంలో కమీషన్ల దందాలు చేశారని, వారికి అధికారులు కూడా వత్తాసు పలికారని, అవినీతిలో భాగంగా పంచుకున్నారన్నారు. ఇకపై అలాంటి అధికారులకు ఎలాంటి అవినీతి ఆస్కారం లేదన్నారు. అవినీతి పాల్పడే వారు స్వచ్ఛందంగా నియోజకవర్గం నుండి వేరే చోటుకు వెళ్లిపోవాలని, ఇసుక, భూ మాఫియా, కాంట్రాక్టర్లతో అవినీతి తదితర వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పాలనలో చేశారని, అలాంటి పనులు మానుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత గతంలో రత్నాకర్‌రావు ఉపయోగించినటువంటి సెల్‌ఫోన్ నెంబర్ ఒకక టోల్‌ఫ్రీ నెంబర్ పెడుతామని, నియోజకవర్గంలో ఏ అవినీతి జరిగినా ఏ పొరుదైనా ఏ అధికారి అవినీతికి పాల్పడిన వారిపై ఆధారాలతో సహా ఆ నెంబర్‌కు మేసేజ్ చేస్తే వారిపై ప్రభుత్వం నుండి చర్యలు తీసుకుంటా.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా సత్యోత్సవం వేడుకలు





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో సత్యోత్సవం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో నేటీ పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్షిప్ పరీక్షను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.35వేలు, తృతీయ బహుమతి రూ.25వేలు, 4, 5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేలు, మొత్తం రూ.5,20,000 నగదు బహుమతులను డాక్టర్ ఈ.ప్రసాదరావు అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో విద్య, ఇతర కళలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులను డాక్టర్ ఈ.ప్రసాదరావు నగదు, జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. సత్యమేవ జయతే అనే అంశం ఆధారంగా జరిగిన సత్యోత్సవం అనే ఈ వార్షికోత్సవం విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మానవ జీవితంలో విద్యారంగం, వైద్యరంగం, రక్షణ రంగాల యొక్క గొప్పతనం గురించి ప్రదర్శించింపబడిన నృత్యాలు వార్షికోత్సవ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రాము, రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒత్తిడి నుండి రిలీఫ్ కోసమే వన భోజనాలు

**- జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ సునీత**

**- జగిత్యాల డిపోలో ఉల్లాసంగా కార్మికుల ఆట,పాటలు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆర్డీసిలో పనిచేసే డ్రైవర్లు,కండక్టర్లు,మెకానిక్ సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి సిబ్బంది రిలీఫ్ కోసం ఆర్టీసి సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి.సునీత అన్నారు.ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ఆదివారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో ఆర్టీసి కార్మికుల వన భోజన కార్యక్రమం ఆట,పాటలు,డ్యాన్సులతో ఉల్లాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో రెండు దఫాలుగా సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.నిజ జీవితంలో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసి కార్మికులందరు వనబోజనాల పేరిట ఒక చోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట,సుఖాల గూర్చి చర్చించుకోవడం కొంత రిలీఫ్ ఇస్తుందని ఆమె పేర్కొన్నారు.కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదరకరమైన వాతావరణంలో ఆట,పాటలు,డ్యాన్సులు ,కోలాటం ఆడి రోజంతా ఉల్లాసంగా గడిపారని అన్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసి కార్మికులకు డిఎం సునీత స్వయంగా అన్నం వడ్డించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) హిమబిందు, సుపరింటెండెంట్ జగదీశ్వరి,మెకానిక్ ఫోర్ మెన్‌కవిత, కండకర్లు, డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

**డిఎం సునీతకు డైరీ అందజేత...** ప్రజాపక్షం దినపత్రిక నూతన సంవత్సరం డైరీని ఆర్టీసి డిపో మేనేజర్ సునీతకు జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ,ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి ఎన్నం కిషన్‌రెడ్డి అందజేశారు.అలాగే ప్రజాపక్షం క్యాలెండర్‌ను జగిత్యాల రూరల్ విలేకరి సంపత్ కుమార్‌తో కలిసి కిషన్‌రెడ్డి డిఎంకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాగిరెడ్డిపల్లి గ్రామ జీపీ బిల్డింగ్ ప్రారంభోత్సవం వాయిదా

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తమ గ్రామానికి శాశ్వత చిరకాల కోరికైన గ్రామపంచాయితీ కార్యాలయ నూతన భవన నిర్మాణం పూర్తి చేయాలని సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డిలు సంకల్పించి తమ ఐదేళ్ళ పదవీ కాలం ముగిసే లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్మాణం నిమిత్తం అయ్యే ఖర్చంతా ముందే భరించి అందమైన భవన నిర్మాణం పూర్తి చేయగలిగారు. కానీ జనవరి 6వ తేదీన ప్రారంభోత్సవం కావల్సిన జీపీ బిల్డింగ్ రాజకీయ కోణాల కారణాలతో వాయిదా పడినట్లు తెలుస్తోంది. భవన ప్రారంభోత్సవం వాయిదా పడటానికి కారణాలు పంచాయితీ రాజ్ డీఈని ప్రభాతవార్త వివరణ కోరగా కిటకీలు, విద్యుత్ సౌకర్యం ఇంకా పూర్తి కాలేని కారణం చేత ప్రారంభోత్సవం వాయిదా పడినట్లు వారు తెలిపారు. కానీ 6వ తేదీన ప్రారంభోత్సవం ఉంటుందని, దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు కూడా పూర్తి చేసుకున్నామని సదరు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆరోపిస్తున్నారు. వాయిదా కారణాలు తమకు పూర్తిగా తెలియదని కేవలం కిటికీలు, విద్యుత్ కనెక్షన్ పూర్తి కాలేదని కారణం సాకుగా చూపి ప్రారంభోత్సవాన్ని నిలిపి వేయడంతో తాము, తమ గ్రామస్థులు నిరుత్సాహ పడ్డామని సర్పంచ్, ఉపసర్పంచ్ ఆవేదన చెందుతున్నారు. కానీ అదే రోజు లంబాడిపల్లి గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయ నూతన భవనం ప్రారంబోత్సవం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా జరిగిన విషయం తెలిసిందే.




# కరీంనగర్ వార్త

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**- ఎస్సై బండి రాజేష్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బండి రాజేష్ ఆదివారం రోజున విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇందుర్తి గ్రామానికి చెందిన బురికి ప్రభాకర్, రామంచ గ్రామానికి చెందిన పల్లం నర్సయ్య తండ్రి మల్లయ్యపై ఇట్టి కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై తెలిపారు. ఇక మీదట నుండి మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు పట్టుబడితే వారిపై వాల్టా చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- రుద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

**- డప్పుచప్పుళ్లు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**



**వేములవాడ, ప్రభాతవార్త:** ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళుతూ మంగళహారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్, నేతాజీ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన రెండు వంట గదులను, మహిళ సమైక్య భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూలజు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రుద్రవరం గ్రామానికి సంబంధించినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేసుకొని వాటిని తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకునేందుకు తనను ఆహ్వానించిన పాలక వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని మహిళలు అందరూ ఒకే చోట సమావేశమయ్యేందుకు వీలుగా మహిళ సమైక్య భవనాలు ఉపయోగపడుతాయని అన్నారు. తాగునీటి కోసం నూతన నీటి శుద్ధ జల కేంద్రాలను ప్రారంభించుకోవడం అభినందనీయమని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో వేములవాడ శాసన సభ్యులుగా నా గెలుపునకు సహకరించిన ముంపు గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముంపు గ్రామాల సమస్యల తెలిసిన వాడిగా 14 సంవత్సరాల నుంచి ముంపు గ్రామాలపై పోరాటం చేసిన వాడిగా ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గతంలో ఇప్పుడు ఉన్న ప్రభుత్వ పెద్దలు ముంపు గ్రామాల సమస్యలపై పోరాటం చేసిన పోరాటంలో వారు కూడా భాగం పంచుకున్నారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10లక్షల వరకు పెంపు చేశామని అన్నారు. మిగతా గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. కేవలం ఎన్నికల వరకే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసుకుందామని అన్నారు. తన గెలుపులో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



ఉద్యోగుల విశ్రాంత జీవితానికి భద్రత కల్పిస్తాం

ఓపిఎస్ విధానం అమలుకు కృషి

జోనల్ విధానం సమీక్షిస్తాం

పాఠశాలను బలోపేతం చేస్తాం

ఉద్యోగ భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తాం

సమస్యలు లేవనెత్తడంతో పాటు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా

టిఎస్పీఎస్సీ సభ్యుల రాజీనామాను గవర్నర్ ఆమోదించి

ఉద్యోగుల భర్తీ ప్రక్రియకు మార్గం సుగమం చేయాలి

పిఆర్టీ టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం పిఆర్టీ టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉపాధ్యాయ సంఘ నాయకులకు ఆనంద్‌రావు, అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్యమే విద్యార్థుల సంఖ్య తగ్గ కారణం. కేజి టు పిజి ఉచిత విద్య ప్రకటనలకే పరిమితం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాల్సి ఉండగా, క్రమబద్ధీకరణ నెపంత పాఠశాలలు మూసివేశారు. నిరుపేదలకు విద్యను దూరం చేశారు. ఉపాధ్యాయులు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణపై నిధులు, నియామకాలు, నీళ్లలో వివక్షను ప్రజలకు వివరించి, ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఓపిఎస్ విధానం అమలుకు విధానపరమైన నిర్ణయం చేపడుతాం. ఉద్యోగుల విశ్రాంత జీవితానికి భద్రత కల్పిస్తామన్నారు. 317 జోనల్ విధానం అమలుతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జోనల్ విధానాన్ని సమీక్షించి, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జోన్‌గా ఏర్పాటు చేసేలా కృషి చేస్తాం. శాసన మండలిలో జోనల్ విధానంపై సమీక్షించాలని కోరారని గుర్తు చేశారు. పాఠశాలలో స్కావెంజర్ తొలగించడంతో ఉపాధ్యాయుల ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం. కేరళ రాష్ట్రంలో మాదిరిగా ముందస్తుగా నియామక ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. ప్రభుత్వ పాఠశాలల్లోనే నైపుణ్యం సాధించిన బోధకులు ఉన్నారు. నియామకాలలోలేని టెట్‌ను పదోన్నతుల్లో ప్రవేశపెట్టడం సరికాదు. ఉపాధ్యాయుల ప్రతినిధిగా సమస్యల పరిష్కారం కోసం సిఎం దృష్టికి తీసుకెళ్తా అని హామీ ఇచ్చారు. గవర్నర్ టిఎస్ పిఎస్సీ సభ్యుల రాజీనామా ఆమోదించడం జాప్యంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. గవర్నర్ చొరవ చూపి, ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియకు మార్గం సుగమం చేయాలని జీవన్‌రెడ్డి గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. సమస్యలను లేవనెత్తడంతో పాటు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసే బాధ్యత తీసుకుంటానని ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసానిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రప్రకాష్, మహేష్, రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం రమేష్, మల్లారెడ్డి, రాజశేఖర్, సురేఖ, జమున, జయప్రద, వసంత, చందన, రాధాలక్ష్మి, 18 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు వర్తక వాణిజ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన

జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం జగిత్యాల వ్యవస్థాఫక అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్,ప్రధాన కార్యదర్శి జంగిలి రవి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ఎస్‌విఎల్‌ఆర్ గార్డెన్స్‌లో మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం క్యాలెండర్‌ను కులబాంధవులతో కలిసి ఆవిష్కరించిన జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్,సెంట్రల్ సెన్సార్ ఫిల్మ్ బోర్డు మెంబర్‌గా నియమితులైన కొక్కు గంగాధర్ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలని,రాబోయే రోజుల్లో మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు.సంఘం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్,కళ్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజ్‌కుమార్,సెంట్రల్ సెన్సార్ ఫిల్మ్ బోర్డు మెంబర్ కొక్కు గంగాధర్,అడ్వకేట్,గోవిందుల రాజన్న,పుప్పాల అశోక్,జంగిలి మల్లికార్జున్,ఎర్ర నర్సన్న,పిట్ట రాములు,కౌన్సిలర్లు సమీండ్ల శ్రీనివాస్,తోట మల్లికార్జున్,పిట్ట ధర్మరాజు,చుక్క నవీన్,కూతురు శేఖర్,కొలగాని సత్యం,డా.పూరెల్ల సురేష్,సంఘం సలహాదారులు బారతపు లింగారెడ్డి,జంగిలి చంద్రమౌళి,వంగల రమేష్,కిలాగడ్డ గంగన్న,చిట్ల రవి,ములాసపు రాజన్న,బైరం హరి కిరణ్,అంగలి రాజన్న,అత్తినేని శ్రీనివాస్,చందోళి పాపన్న,లైసెట్టి వెంకటి,ఆకుల నాగరాజు,చిట్ల రమణ,చీటి లక్ష్మి నారాయణ,పిట్ట రాజిరెడ్డి,ఎనుగుల రాజేంధర్,సుధాకర్,కొలగాని వెంకటి,జున్ను నాగరాజు,చిట్ల శ్రీనివాస్,కొత్త నరేష్,రామిడి సాగర్,మెరుగు శ్రీనివాస్,బూర సునీల్,జవ్వాజి రవి,కార్యవర్గం ఉపాధ్యాక్షులు రాచకొండ శ్రీనివాస్,చెవుల రవీంధర్,అత్తినేని రవి,కోశాధికారి తూం గంగాధర్,సహాయ కార్యదర్శులు కొలగాని మహేంధర్,సమీండ్ల చిరంజీవి,డైరెక్టర్‌లు న్యాలం రవీంధర్,గుండి నాగరాజు,వొడ్నాల రవీంధర్,రాఘంశెట్టి రాజేంధర్,కుల బాంధవులు పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

-లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

లయన్స్‌క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఈనెల 9న గొర్రెపల్లి పంచాయితీ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరంకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈమేరకు కనుక సంజీవ్ మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక గ్రామంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం చేపడుతామని ఈ సదావకాశాన్ని మల్లాపూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మల్లాపూర్ లయన్స్‌క్లబ్ సేవలను గుర్తించి వైకుంఠ రథంను అందజేసిన తోట రాజారాంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు ముప్పాల రమేష్, బెజ్జారపు ధనుష్, నాయకులు ఎర్ర రమేష్, నూతిపల్లి రాజం, ఉయ్యాల లక్ష్మణ్, రాజేంధర్‌యాదవ్, పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# ఎస్టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయు వాల్ క్యాలెండర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించారు.న క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని,ఉపాధ్యాయులకే సమాజానికి చుక్కాని అని పేర్కొన్నారు. నిజాం కాలం నుంచి నేటి వరకు 77 సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక సంఘం ఎస్టీయు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరి కిరణ్,రాష్ట్ర కార్యదర్శి సీర్నాంచ రవీంధర్,జిల్లా నాయకులు కచ్చు రాజన్న, ప్రవీణ్, శివరామకృష్ణ, రాజేష్, వివిధ మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కృష్ణసాయి కుమార్, శ్రీనివాస్, నరేష్, వెంకటేష్,మురళి రాజశేఖర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంకు చెందిన బాబు లత అనే మహిళ ఇటీవల



అనారోగ్యంతో మృతి చెందగా బీద కుటుంబంకు చెందిన ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు మల్యాల గీత కార్మిక సంఘం నాయకులు, యువకులు కలిసి తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ మేరకు ఆదివారం మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో యువకులు గీత కార్మిక సంఘం సభ్యులు కలిసి లత కుటుంబ సభ్యులకి రూ. 41,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా లత కుటుంబ సభ్యులకి ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు కాళీకంటి రాజశేఖర్ గౌడ్, యాగండ్ల చిరంజీవి గౌడ్, మందనాంపల్లి పొన్నం పరశురాం, మల్యాల గంగాధర్, పొన్నం నరేష్, అనపురపు శ్రీనివాస్, ఖరాబుజ శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య రాముని అక్షింతల శోభాయాత్ర

రామ మందిర నిర్మాణం ప్రపంచ దేశాలకు గర్వకారణం

**జూలపల్లి,ప్రభాతవార్త :**

అయోధ్య రాముని అక్షింతలు,ఈ మేరకు జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఆదివారం రోజున అయోధ్య రాముని అక్షింతలు పెద్దపల్లి తల్లి ఆలయంలో భద్రపరిచిన రాముని అక్షంతలు ప్రత్యేక పూజా కార్యక్రమాల,అనంతరం అక్షింతలను పల్లకిలో తీసుకెళ్లా,భక్తుల కోలాటాలతో,ఆటపాటలతో ఊరేగింపుగా శోభాయాత్ర చేస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,ఎంపిటిసి తమ్ముడవేణి మల్లేశం,శాతాల్ల కాంతయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి,ఒరుగంటి రవీందర్‌రావు,పొన్నం వెంకటేష్,పొన్నం రమేష్,తమ్మనవేణి మధుకర్,దిడ్డి శంకరయ్య,దిడ్డి శ్రీనివాస్,దుర్గామాత కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో శ్రీరాజా రాజేశ్వరీ మున్నూరు కాపు నిత్య అన్నదాన ట్రస్ట్ సత్రంలో తూర్పు వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మున్నూరు కాపు సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి, ఆశీర్వాదాలు అందిస్తే ప్రభుత్వ పెద్దలు తనకు విప్‌గా అవకాశం ఇచ్చారనిఅ న్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ అండదండలతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎన్నికల ప్రచార సమయంలో చాలా మంది ఒక అబూత కల్పన సృష్టిస్తూ వేములవాడ రాజన్న గుడి చైర్మన్ చేసిన వారు ఎన్నికల్లో గెలవరని అపోహ సృష్టించారని, కానీ తన గెలుపుతో అపోహ



పటాపంచలు అయిందని అన్నారు. తన గెలుపులో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం ఉత్స వాలలో భాగంగా ఆదివారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకటరమచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసం ఉత్స వాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ కార్యక్రమం, శ్రీ గోదా దేవి అమ్మవారికి నిర్వహించడం జరిగిందని అన్నారు. జనవరి 12న శుక్రవారం రోజున లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే 13వ తేదీన శనివారం రోజున ఆలయంలో ఉదయం 10గంటలకు శ్రీ లక్ష్మినారాయణ హోమం, సాయంత్రం 5గంటలకు స్వామివారి అమ్మవార్ల ఎదుర్కోలు, ఊరేగింపు కార్యక్రమం



జరుగుతుందని అన్నారు. 14న ఉదయం 10గంటలకు బోగి పండుగ రోజున శ్రీ వెంకటేశ్వర స్వామివారి గోదా రంగ నాథుల కల్యాణ మహోత్స వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కావాలన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణ కుమారుని వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ విరుపాక్షి గార్డెన్స్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎల్.రమణ-సంధ్యల పెద్ద కుమారుడు మణికంఠ-వైజయంతిల వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ సీనియర్ మంత్రి గుడిసెల రాజేశంగౌడ్ వారితోపాటు వాసాల వెంకటేశం కమ్మరి శీను,సల్లూరి రాజుగౌడ్,సాగర్‌గౌడ్,సిగిరి రాజారెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురికి చెందిన కాశెట్టివాడ యూత్ ఆధ్వర్యంలో ధర్మపురి,బుగ్గారం మండలాలకు సంబంధించి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,స్థానిక సీనియర్ పాత్రికేయులు సంగనబట్ల రామకృష్ణయ్యలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ కాశెట్టి వాడకు చెందిన చెరుకు రాజనృ, వొజ్జల తిరుపతి,శీలం రాజేష్ ,తిరుమందాసు సత్యనారాయణల స్మారకార్థం ఇట్టి టోర్నీని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.టోర్నమెంట్‌లో 24 జట్లు పాల్గొంటున్నాయని,టోర్నీలో విజయం సాధించిన జట్టుకు రూ.20 వేలు,రన్నరప్‌కు రూ.15వేలు ప్రైజ్ మనీ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బండారి అశోక్,మాజీ ఎంపిటిసి సభ్యురాలు లశెట్టి భూమక్క,వేముల రాజేష్,చుక్క రవి, పాల్గొన్నారు.

## లింక్ టు పనులతో గుంతలపైన రోడ్డు


వెల్గటూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలో మెగా కంపెనీ నిర్మిస్తున్న కాళేశ్వరం లింక్ లు పనులలో భాగంగా పెద్దవాగుపై వంతెన నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో సబ్ స్టేషన్ వద్ద కరీంనగర్-రాయపట్నం రాష్ట్ర రహదారి రోడ్డు గుంతల మయంగా మారింది.దీంతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు,ఇదే ప్రధాన రహదారి కావడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వివాహా రిసెప్షన్ హాజరైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ విరుపాక్షి గార్డెన్స్‌లో మాజీ మంత్రి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సంధ్య పెద్ద కుమారుడు మణికంఠ-వైజయంతిల వివాహ రిసెప్షన్ శుభకార్యానికి సతీసమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్‌కుమార్,రాధిక.

# మంథని వార్త



## సంక్రాంతి నాడు పేదలకు బట్టల పంపిణీ

**కొండేల మారుతి**

మంథని - ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పలువరి సహ కారంతో పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యార్తి యువత అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. శనివారం విద్యార్థి యువత కార్యాలయంలో పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజరువ్బ్యాంకు మాజీ అసిస్టెంట్ మేనేజర్ తాటి కళాధర్ ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. సం క్రాంతి పండుగ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని దీనికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. దాతలు ముందుగా వారి పేర్లనునమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర భంగా రిజర్వ్‌బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ తాటి కళాధర్‌ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమలో బిజెపి నాయకుడు కొండపాక సత్య ప్రకాశ్, సామాజికవేత్త రామడుగు మారుతీరావు, తాటి బుచ్చన్నగౌడ్, గాయకుడు చినబాబు,షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న జడ్పిటిసి

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మహోత్స వాన్ని పురస్కరించుకొని మల్లన్నను దర్శించుకున్నారు. జడ్పిటిసికి అర్చకులు స్వాగతం పలికి స్వామివారికి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్‌మాజీ సర్పంచ్ అమర బండ శ్రావణ్, నాయకులు ముద్దాల రాము, తిరుపతి, నరేష్ ఉన్నారు.

## కట్టలింగంపేటల భూతగాదాలతో దాడి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో భూతగాదాలతో దాడికి పాల్పడ్డారు. గ్రామంలో కోరుట్ల నారాయణ, చంద్రయ్య మధ్య గత కొద్ది రోజుల నుంచి భూ వివాదం కొన సాగుతుంది. ఆదివారం భూ వివాదంతో చంద్రయ్య నారాయణపై కర్రతో దాడి చేయడంతో నారాయణ తలకు గాయాలయ్యాయి. గాయపడ్డ నారాయణ గ్రామస్తులు ఆసుపత్రికి తరలించారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతామని స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# రాష్ట్ర మంత్రిగా నెల రోజుల ప్రయాణం

**- తెలంగాణకు పెట్టుబడులు తీసుక రావటంలో కీలక భూమిక**

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అండగా నిలుస్తున్న శ్రీధర్‌బాబు**





**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవీ ప్రమాణస్వీకారం చేసి నెల రోజులు పూర్తి చేసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు తనదైనశైలిలో ప్రభుత్వ పరంగా ప్రధాన భూమిక పోషిస్తూ రా ష్ట్రానికి అనేక విధాలుగా పెట్టుబడులు తీసుకరావటంతో పాటు అనేక కీలక నిర్ణయాలు తీసుకోవటంతో ప్రధాన పాత్ర పోషించటంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అన్నివిధాలుగా అండగా నిలుస్తు అందరి మన్ననలు అందుకుంటున్నారు. డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిసెంబర్ 9నుండి ప్రారంభమైన తొలి శాసనసభ సమావేశాల్లో తనదైన మార్కును చూపించారు. ప్రొటెం స్పీకర్ ఎన్నికలో శ్రీధర్‌బాబు తనదైన ముద్ర వేసుకున్నారు. తరువాత జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శాసనసభ వ్యవహారాల మంత్రిగా స్పీకర్ ఎన్నికతో పాటు సభను సక్రమైన పద్దతిలో నడిపించటంతో ప్రత్యేక చొరవ చూపారు. సభలో ప్రతిపక్ష సభ్యులకు ధీటైన జవాబులు చెపుతూత వారిని ఎక్కడికక్కడ కట్టడిచేయటంతో సక్సెస్ అయ్యాడు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ప్రభుత్వ కార్యక్రమాల్లో నిమగ్నమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అండగా నిలుస్తు పలు శాఖల పనితీరుపైన సమీక్షా సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిగా హైదరాబాద్‌కు జాతీయ, అంతర్జాతీయంగా ఐటీ రంగానికి పరిశ్రమలకు పెట్టుబడులు తీసుకరావటంతో ప్రధాన పా త్ర పోషించాడు. అదాని గ్రూపు సంస్థలతో పాటు ఇతర దేశాలకు చెందిన కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అనేక ఎంఒయులను సాధించారు. ప్రజాభవన్‌లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి వాటిలో చాలా సమస్యలను పరిష్కారాన్ని చూపించారు. గత ప్రభుత్వం లక్షకోట్లతో నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీయటానికి గాను రాష్ట్ర మంత్రులతో కలిసి మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి రాష్ట్ర ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బహిర్గతం చేశారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన జ్యూడిషియల్ విచారణ జరిపించటంలో తనదైన ముద్రను శ్రీధర్‌బాబు వేసుకున్నారు. టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న శ్రీధర్‌బాబు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు మ్యానిఫెస్టో రూపంలో ఇచ్చిన హామిలను నేరవేర్చే విధంగా రెండు గ్యారెంటీపథకాలు మహిళలకు ఆర్టీసీ బస్‌లో ఉచితంగా ప్రయాణించటం అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 2లక్షల నుండి రూ. 10లక్షలకు పెంచటం వీటిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. అదేవిధంగా ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు మిగిలిగిన గ్యారెంటీ పథకాలను అమలు చేసేవిధంగా ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి, కాటారం మండలం ధన్వాడ గ్రామంలో స్వయంగా పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఆదిలాబాద్‌లో కా ంగ్రెస్ అవిర్భావ సభకు సంబంధించిన సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నను శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనారోగ్యంతో హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్న వారిని స్వయంగా వెళ్లి వారిని పరామార్శించి ధైర్యాన్ని నింపారు. రాష్ట్ర మంత్రి హోదాలో శ్రీధర్‌బాబుఆ మంథని మండల పరషత్తు సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే నుమాయిష్ ఎగ్జిబిషన్ కమిటీకి శ్రీదర్‌బాబు చైర్మన్‌గా నియమించటంతో నుమాయిష్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. నుమాయిష్ ఎగ్జిబిషన్‌ను దేశంలోనే గొప్పగా నిర్వహించుకునే విధంగా చూస్తామని చెప్పారు. రాష్ట్ర మంత్రిగా బిజి బిజీగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నను తన స్వంత నియోజకవర్గమైన మంథనికి నెలరోజుల్లో మూడు పర్యాయాలు వచ్చి కార్యకర్తలను ఆత్మీయులను కలుసుకున్నారు. తమ కుటుంబ దైవమైన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నాయకుడు రాష్ట్ర మంత్రివర్గంలో కీలక భాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజిబిజీగా ఉంటూ కూడ నియోజకవర్గం ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుంటూ వారి అండగా ఉండటంతో పాటు నెల రోజుల్లో మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గాన్ని సందర్శించి పలు అభివృద్ది కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# దవాఖానకు దారేదీ

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైనా వైద్య సేవలందించాలనే లక్ష్యంతో పల్లె దవాఖానాల ఏర్పాటుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అవసరమైనా ప్రాంతాల్లో లక్షలు వెచ్చించి, పల్లెదవాఖానాల నిర్మాణం చేపట్టింది. కొన్నింటి నిర్మాణాలు పూర్తి చేసి, దవాఖన సేవలను వినియోగంలోకి తీసుకవచ్చింది. కానీ కోనరావుపేట మండల కేంద్రంలో ఉన్న పల్లె దవాఖన ప్రారంభించి, ఆరు నెలలు గడిచిన సేవలకు మాత్రం వినియోగంలో లేదు. మండల కేంద్రంలో అంకంపేట గాంధీనగర్ విగ్రహం వద్ద ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో పల్లె దవాఖన భవన నిర్మాణం చేపట్టింది.పనులు పూర్తి చేసుకున్న పల్లె దవాఖన గత యేడాది ఆరోనెలలో ఘనంగా ప్రారంభించారు. కాగా ఈపల్లె దవాఖానలో విధులు నిర్వహించేందుకు డాక్టర్‌తో పాటు సిబ్బందిని కేటాయించారు. ప్రారంభం నుంచి పల్లె దవాఖానకు తాళం దర్శనమిస్తుంది. కొద్ది రోజుల క్రితం దవాఖాన చుట్టూ సదరు కాంట్రాక్టర్ నాణ్యత లేని మొరం కుప్పలు పోశాడు. పాత ఇల్లుకు సంబంధించిన పునాదుల మట్టితో పాటు పునాది రాయిని దవాఖాన చుట్టూ పోశారు. దీంతో దవాఖానలోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. ఆరు నెలలు గడిచినప్పటికి, దవాఖాన సేవలు స్థానిక ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రారంభించిన పల్లె దవాఖాన సేవలు అందుబాటులోకి వచ్చేలా, చుట్టూ ఉన్న మొరం చదును చేయాలని స్థానికులు, రోగులు కోరుతున్నారు.



# ఉద్యమకారులపై కేంద్ర పరిధిలో ఉన్న కేసులను త్వరలోనే ఎత్తివేసే విధంగా చూస్తాం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారులకు అన్ని విధాలుగా న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా ఏ ఉద్యమకారుడైన తనను సంప్రదించవచ్చని తెలిపారు. కొంతమందికి ఇంకా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేసుల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి లేఖ రాసి కేంద్ర పరిధిలో ఉన్న కేసులను కొట్టివేసే విధంగా చూస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ఉద్యమకారుల కృషి మరువలేనిదని, ప్రభుత్వం ఏర్పాటులో వారి పాత్ర కీలకమని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారులందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని, కేవలం ఎఫ్ ఐఆర్ కాపీలు ఉన్న వారికి మాత్రమే కాకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులకు గుర్తించి జూన్ 2న సన్మానం చేయాలని, గుర్తింపు పత్రాలు అందజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసి ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు అందరికీ అండగా ఉంటామని, భవిష్యత్‌లో వారికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తూ ఐక్యతతో ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల సంఘం చైర్మన్ సీమ శ్రీనివాస్, గుండేటి ఐలయ్య యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, మాడ నారాయణ రెడ్డి, పిడి కృష్ణ, ఆంజనేయ రావు, కళాకారులు తూముల రాజయ్య, ఈర్ల సురేందర్, మర్రత్, ధనుంజయ్, చంద్రకళ, పెద్దపల్లి పార్లమెంట్ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులున్నారు.




వార్త
విలేకరులు
కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసిన ఎఐటియుసి నాయకులు



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఆదివారం గోదావరిఖని దుర్గానగర్‌లో వారి ఇంటి వద్ద సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా కార్మిక వర్గం యొక్క సమస్యల పరిష్కారానికి యాజమాన్యంతో ట్రేడ్ యూనియన్ పరంగా కృషి చేస్తామని, ఐతే ప్రభుత్వ పరంగా కంపెనీకి రావాల్సిన బకాయిలు, ఇతర సహాయ, సహకారాలు అందించేలా చూడాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. పరస్పర సహకారంతో సింగరేణి మనుగడకు పాటుపడాలని వారు కోరారు. ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు దొంత సాయన్న, ఉప్పులేటి తిరుపతితోపాటు సింగరేణి విశ్రాంత డిప్యూటీ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కన్నూరి ధర్మేందర్ నియామకం



గోదావరిఖని, ప్రభాతవార్త.
తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని వినోభా నగర్‌కు చెందిన కన్నూరి ధర్మేందర్ మాదిగను ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ తెలంగాణ ప్రాంతంలో తాకట్టు పెట్టబడుతున్న మాదిగ జాతి విముక్తి కోసం జాతి అభివృద్ధి సాధనకై వర్గీకరణతోపాటు సంక్షేమ రాజకీయ రంగాలలో మాదిగల వాటాకి జరిగే పోరాటంలో తాను ముందు వరుసలో ఉండటమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ జాతిని ఏకం చేసే జిల్లా వ్యాప్తంగా మాదిగ జాతిని ముందుకు తీసుకుపోతాడని పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ తెలంగాణ కో ఆర్డినేటర్స్ మాతంగి ఓదెలు మాదిగ, పందు నర్సింహులు మాదిగ, శంకర్ మాదిగ సంయుక్తంగా ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో వివాదం



చందుర్తి, ప్రభాతవార్త:
చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయంలో తరుచూ వివాదం చోటు చేసుకుంటుంది. ఆదివారం ఆలయ కమిటీకి, పూజారుల మధ్య వివాదం నెలకొంది. సట్టి వారాల్లో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీని ఏర్పాటు చేయగా, ఈ హుండీని పూజారి తీసివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆలయానికి వచ్చి భక్తులు సమర్పించే కానుకలు పూజారులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో హుండీని తొలగించినట్లు తెలిసింది. ఆదివారం ఆలయ కమిటీ, పూజారుల మధ్య వివాదం జరిగింది. భక్తుల కోరికలు తీర్చే మల్లన్న స్వామికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతున్న పక్కదారి పడుతుంది. ఇప్పటికైనా మల్లన్న స్వామి ఆలయంలో ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**భక్తులతో కిటకిటలాడిన ఆలయం...**

నర్సింగాపూర్ మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తితో కిటకిటలాడింది. సట్టి వారాల సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన పెద్ద ఎత్తున భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఈ నెల 8న ఆర్జీ 2 ఏరియాలో 31వ క్రీడల వార్షికోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఈ నెల 8న సోమవారం సిఇఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 31వ క్రీడా వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సంవత్సరం నిర్వహించిన క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులకు ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేస్తారని, క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు తెలిపారు.



## క్రీడారంగంలో క్రీడాకారులు పెద్దపల్లి జిల్లాను ఉన్న స్థానంలో నిలపాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో క్రీడాకారులు క్రీడారంగంలో పెద్దపల్లి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. అనంతరం ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి గోదావరిఖని, ద్వితీయ బహుమతి పెద్దపల్లి జట్టుకి బహుమతులను అందజేశారు. పెద్దపల్లి జిల్లా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లకు 14 మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలో గోదావరిఖని జట్టు ప్రథమ స్థానం, పెద్దపల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించగా, పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ రాబట్టుకున్నారు. స్వర్ణకార సంఘం అభివృద్ధికి నా వంతు సహాయ, సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, కేంద్రం సెన్సార్ బోర్డు సభ్యులు శ్రీరంగు భాస్కర చారి, తహశీల్దార్ కత్రోజు రమేష్, స్వర్ణకార సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నర్సయ్య, రాష్ట్ర నాయకులు రామ్ నర్సయ్య, కట్టరాజనం, రంగు శ్రీనివాస్, కందుకూరి ప్రకాష్ రావు, పెద్దన్న, గడ్డం వెంకటేశ్వర్లు, దేవరకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ రాజు, పెద్దపల్లి గోదావరిఖని బులియన్ అధ్యక్షులు కట్ట సదానందం, గుగ్గిళ్ల రవీంద్ర చారి, పెద్దపల్లి పట్టణ స్వర్ణ కార సంఘం అధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్‌తోపాటు వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులున్నారు.

## సింగరేణి సిఅండ్ఎండిని మర్యాదపూర్వకంగా కలిసిపి సిపిఐ నేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.
సింగరేణి సిఅండ్ఎండిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాం నాయక్‌ను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.



## అయోధ్య అక్షింతలతో శోభయాత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి పట్టణంలోని సురభి కాలనీలో అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలతో శోభయాత్రను ఆదివారం నిర్వహించారు. ఆధ్యాత్మిక సనాతన దేశంగా భారత్ అవతరించబోతుందని తెలిపారు. ఈ నెల 22న అయోధ్యలో నిర్మాణమవుతున్న భవ్య రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగనుందని తెలిపారు. అదే రోజు దేశ వ్యాప్తంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అక్షంతల వితరణ కార్యక్రమానికి హిందువుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ప్రతీ ఒక్కరూ పవిత్ర అక్షంతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, పిఎసిఎస్ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, ఛత్రపతి శివాజీ అధ్యక్షులు సతీష్, రవి కుమార్ తదితరులున్నారు.



## రజక యువ క్యాలెండర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.
ముస్తాబాద్ రజక యువ యూత్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, మండల అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మిడిదొడ్డి శేరయ్య, మండల నాయకులు బాలయ్య, దేవయ్య, వెంకటి, శ్రీనివాస్, సత్తయ్య, బాలయ్య, యూత్ గౌరవ అధ్యక్షులు దీటి నర్సింలు, అధ్యక్షులు దీటి రాజు, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి రాజు, యూత్ కమిటీ సభ్యులు, సభ్యులు దీటి బాబు, టి.యాదగిరి, టి.రాజు, టి.రమేష్, డి.రాహుల్, పి.అనిల్, ఎం.ఎల్లం, డి.వెంకటేష్, డి.ప్రవీణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ కార్యకర్తలంతా ఎన్నికలకు సిద్ధం కావాలి



బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**
జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మండల ఇంచార్జి బొమ్మ జయశ్రీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల పధాదికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జరగబోయే కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఘనవిజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఎన్నికల్లో కార్యకర్తలందరు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరచారి మాట్లాడుతూ ఈనెల 9న వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కొండపల్కల గ్రామానికి మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహన్ రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అంబటి తిరుపతిరాజు, రావుల శంకరచారి, మియాపురం లక్ష్మణాచారి, పుదరి రమణాగౌడ్, మిగిలి శ్రీనివాస్, మండల నాయకులు సొన్ననకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్‌గౌడ్, ఉషకోయిల రమేష్, చొప్పరి అశోక్, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, దొంగల శ్రీధర్, సింగారపు కుమార్, కొంగ్రా సురేష్, వెల్మరెడ్డి రాజేంద్రరెడ్డి, మార్క ప్రవీణ్, నడిగోడు క్రాంతి పాల్గొన్నారు.

# గూడూరులో అయోధ్య రాముడి అక్షింతలు శోభాయాత్ర..

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, గూడూరు, కమలాపూర్ గ్రామాలలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. శంభునిపల్లి గ్రామంలో కట్కూరి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈనెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం ఈనెల 1 తారీకు నుండి 15 తారీకు వరకు దేశవ్యాప్తంగా ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రామ భక్తులు అయోధ్య శ్రీరాముని అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రామ భక్తులు అయోధ్య శ్రీరాముని అక్షింతలు మీ ఇంటికి తీసుకొస్తున్న సందర్భంగా మంగళహారతి తో ముందుగా కొన్ని అక్షింతలు సేకరించి ఉంచుకోవాలని ఇచ్చిన అయోధ్య శ్రీరాముని అక్షింతలను ముందు మీ ఇంటిలో కలుపుకున్న అక్షింతలలో ఈ అయోధ్య శ్రీరాముని కలుపుకుని శుభాకార్యాలకు వాడుకోవాలన్నారు. అదే విధంగా భారత ప్రజల 500 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా ప్రతి ఇంటిలో 5 దీపాలు పైగా వెలిగించి దీపావళి పండుగ జరుపుకోవాలని అన్నారు. శ్రీరాముడు జీవితం అందరికి ఆదర్శం ప్రజలందరికి ఆరాధ్య దైవం శ్రీరాముడు అని కొనియాడారు. ఈనెల 22న ప్రతి ఒక్కరు స్థానిక దేవాలయాల్లో ఉదయాన్నే విగ్రహ ఆరాధన చేసి దర్శించుకోవాలన్నారు. అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలందరూ సామూహికంగా వీక్షించాలని ప్రతి ఒక్కరు అయోధ్య శ్రీరాముని దర్శనం చేసుకోవాలని కోరారు. కమలాపూర్ లో బాల రామ భక్తులు ఇంటింటికి శ్రీరాముడి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం రాజు రెడ్డి, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, పెండ్యాల తిరుపతి రెడ్డి, గువ్వాడి మొగిళి, మహమ్మద్ హాజమిమా చిన్నారులు, కట్కూరి వందిత రెడ్డి, విహాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాబుద్ధులు నేర్పిన గురువును సన్మానించిన పూర్వ విద్యార్థులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తమకు చిన్నతనం నుండి పదో తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును అనుకోకుండా ఒక సందర్భంలో కలిసిన పూర్వ విద్యార్థులు చిన్ననాటి గత స్మృతులను నెమరు వేసుకుంటూ సదరు ఉపాధ్యాయునిని ఘనంగా సన్మానించి గురువు పై తమకున్న అపార గౌరవాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళితే.... జమ్మికుంట పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 1986 - 87 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆ పాఠశాలలో విద్యను అభ్యర్థిస్తున్న సమయంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువు కొండపాక శంకరయ్యను అనుకోకుండా ఓ ఫంక్షన్ లో ఆదివారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు శంకరయ్యను అప్యాయంగా పలకరిస్తూ తమకు అతనిపై ఉన్న అపార గౌరవాన్ని చాటుకున్నారు. శాలువాతో ఘనంగా సన్మానించి తమ గుర్తుగా జ్ఞాపకం అందజేశారు. తాము ఈరోజు వివిధ రంగాల్లో స్థిరపడడానికి తమకు మార్గదర్శకులుగా శంకరయ్య సారు నిలిచారని, గతనాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయునిని సన్మానించిన వారిలో పూర్వ విద్యార్థులు అమెరికా వైద్యుడు నేరెళ్ళ దామోదర్, కంకణాల సురేందర్ రెడ్డి, జడల శ్రీనివాస్, బచ్చు తిరుపతి, చింతల శ్రీనివాస్, సర్వోత్తమ రెడ్డి, అశోక్, కిషన్, మహేష్, సదానందం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్‌షాపులను మూసివేయాలి

## మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసం చంద్రం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్‌షాపులను మూసివేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్‌షాప్‌లను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించగా వారం రోజుల పాటు బెల్ట్‌షాస్‌లను మూసివేశారని, తదానంతరం మళ్లీ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని ఆరోపించారు. మద్యానికి యువకులు బానిసలయి, మద్యం మత్తులో గ్రామాల్లోని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.

సంబంధిత అధికారులు తక్షణం స్పందించి బెల్ట్‌షాప్‌లను మూసివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పిట్ల రాము,దోసల ప్రేమ్‌కుమార్, లక్కం బాబు, టేకుమల్ల వంశీ, బరిగేల బాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..

## అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్




**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్ ఎండి ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇల్లందకుంట సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరానికి అవసరమైన ఏర్పాట్లను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో చేయగా పలువురు ప్రముఖ వైద్యులు శిబిరానికి వచ్చిన సుమారు 200 మందికి గుండె సంబంధిత, జనరల్ వ్యాధులు, పీడియాట్రిక్, మధుమేహం, నేత్ర, ఆర్థోపెటిక్ అనేక ఆరోగ్య సంరక్షణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా గతంలో అమెరికా వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల సహకారంతో తన స్వగ్రామం మడిపల్లిలో రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. తన చిన్ననాటి మిత్రుడు ఇల్లందకుంట సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి కోరిక మేరకు ముందుగా ఇల్లందకుంట మండల కేంద్రంలో తన పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్న ఇండో అమెరికాన్ ఫిజిషియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన పర్యవేక్షణలో మొదటిసారిగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి నావిలా లీప్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటస్వామి ఆర్థోపెటిక్ సర్జన్, డాక్టర్ రామ్ కిరణ్ రేడియాలజిస్ట్ ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ రాజశేఖర్ పిల్లల వైద్యులు హైదరాబాద్, డాక్టర్ బ్రహ్మానంద చారి పిల్లల వైద్యులు హైదరాబాద్, డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు వరంగల్ డయాబెటిక్ స్పెషలిస్ట్, డాక్టర్ వంశీకృష్ణ నేత్రవైద్య నిపుణులు కరీంనగర్, డాక్టర్ జడల శ్రీనివాస్ ఆర్థోపెడిక్ హుజురాబాద్, డాక్టర్ బి. శ్రీనివాస్ ఆర్థోపెడిక్ ఖమ్మం, డాక్టర్ ఏం. శ్రీదేవి, డాక్టర్ కళ్యాణి ఇల్లందకుంట, పిహెచ్‌సి మోహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఇల్లందకుంట వైద్య సిబ్బంది, చిన్ననాటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం లంబాడిపల్లిలో ఆదివారం జగిత్యాలలోని అర్జున్ హస్పటల్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు వచ్చే అనారోగ్య సమస్యలను జలుబు, దగ్గు, ఆయాసంతో పాటు వివిధ ఆరోగ్యపరమైన సమస్యలపై వైద్యులు అవగాహన కల్పించి వారికి తగిన మందులను అందజేశారు. అంతేకాకుండా వారికి పరీక్షలు నుంచి వారికి ఐరన్ మాత్రమే అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్జున్ ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు, సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## మాటేటి అశోక్ పిహెచ్‌డి డాక్టరేట్ పొందడంపై గ్రామస్థుల హర్షం



ఓదెల, ప్రభాత వార్త: హైదరాబాద్ లోని జెఎన్‌టియు లో శుక్రవారం జరిగిన స్నాతకోత్సవంలో ఓదెల గ్రామానికి చెందిన మాటేటి వెంకటలక్ష్మి - రాజనర్సయ్య కుమారుడు అయిన డాక్టర్ మాటేటి అశోక్‌కు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ సోమనాథ్ చేతుల మీదుగా పిహెచ్‌డి డాక్టరేట్ అవార్డ్ ప్రధానం చేశారు. ఈ పరిశోధనకు గైడ్ గా వ్యవహరించిన జూకంటి రాజు ఆధ్వర్యంలో ప్రొ వేసిక్యూలర్ బేస్డ్ కాల్లోయిడల్ కారియర్స్ ఫర్ ట్రాన్స్ డెర్మల్ డ్రగ్ డెలివరి అనే అంశంపై పరిశోధన చేసినందుకు మాటేటి అశోక్ డాక్టరేట్ అవార్డ్ పొందడం పై ఓదెల గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు మాటేటి రాజు, గడిగొప్పుల సంతోష్ తో పాటు బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నారుల ఆరోగ్యానికి శుభ్రత, పోషకాహారం కీలకం

మల్యాల, ప్రభాత వార్త: పిల్లల ఆరోగ్యానికి శుభ్రత, పోషకాహారం కీలకమని పిల్లల వైద్య నిపుణులు డా. అర్జున్ తెలిపారు. జగిత్యాలలోని అర్జున్ హాస్పటల్ ఆధ్వర్యంలో మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, ఆయాసం, ఇతర అనారోగ్య సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. 135 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకు ముందు సర్పంచ్ కట్కూరి తిరుపతి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మై విలేజ్ షో యూ ట్యూబ్ ఛానల్ ప్రతినిధులు గంగవ్వ, మిల్కూరి అంజయ్య, అనిల్ జీలా, శివ కృష్ణ, రాజు, చందు తదితరులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వాతావరణ మార్పులతో చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్న నేపథ్యంలో గ్రామానికే వచ్చి వైద్య సేవలు అందించడం



అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, తిరుపతి, కట్కూరి కర్ణాకర్, ఖాజామియా, మధు, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామస్వామికి వెండి కిరీటం బహుకరణ

### స్వామివారిని దర్శించుకున్న హుజురాబాద్ ఏసీపీ



గంభీరావుపేట, ప్రభాతవార్త: అతీ ప్రాచీనమయి, ఎంతో విశిష్టత గల గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామికి స్థానికులైన హుజురాబాద్ ఏసీపీ లక్కిరెడ్డి జీవన్‌రెడ్డి ఆలయలోని శ్రీ సీతారామస్వామి వారికి ఆదివారం వెండి కిరీటం, దీపంతలు బహుకరించారు. దాదాపు రూ. 50వేల విలువగల 59తులాల 400గ్రాముల వెండితో చేసిన కిరీటం, దీపంతలను ఆలయ పూజారికి అందచేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వేణు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఏసీపీకి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వచనాలు చేశారు.

## మండల వ్యాప్తంగా 15249 ప్రజాపాలన దరఖాస్తులు

### 25 మంది సిబ్బందితో డాటా ఎంట్రీ

### ఎంపీడీవో శ్రీనివాస్

గంభీరావుపేట, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో గంభీరావుపేట మండల వ్యాప్తంగా 15249 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని 21 గ్రామపంచాయతీల ద్వారా వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ ద్వారా డాటా ఎంట్రీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్, రెవెన్యూ, డిగ్రీ కళాశాలలో 25 మంది సిబ్బందితో డాటా ఎంట్రీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నెల 17లోపు పూర్తిచేసే లక్ష్యంగా డాటా ఎంట్రీ జరుగుతున్నట్లు తెలిపారు. జరుగుతున్న డాటా ఎంట్రీని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్‌లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



## దరఖాస్తుల డాటా ఎంట్రీ పకడ్బంధిగా నిర్వహించాలి

### ఆర్డీవో ఆనంద్‌కుమార్



గంభీరావుపేట, ప్రభాతవార్త: దరఖాస్తుల డాటా ఎంట్రీ పకడ్బంధిగా నిర్వహించాలని సిరిసిల్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్ ఆదేశించారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ, మండల పరిషత్, డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటర్ క్రోడీకరణ (డాటా ఎంట్రీ) కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులు తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. నిర్ణిత గడువు 17లోపు కంప్యూటర్ క్రోడీకరణ పూర్తికావాలని ఆదేశించారు. ఎంట్రీ చేస్తున్న డాటా తీరును పరిశీలించారు. ఎంట్రీలో ఏలాంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరారు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని అయిలాపూర్ 1 బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బొడ గంగాధర్,గ్రామ కమిటీ అధ్యక్షులు తమ్మెల్ల హన్మంతు, భారాస సీనియర్ నాయకులు గోపు సంఘయ్యలను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజాం,ఎంపీటీసీ 2 చింతకుంట వనితసంజీవ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## ఘనంగా లక్ష పుష్పార్చన



కోరుట్ల, ప్రభాతవార్త: పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం శ్రీవేంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో భజనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాళ్‌గోష్టి బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా "కొరాయి ఉత్సవం"



కోరుట్ల, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం "కొరాయి ఉత్సవం" (వన మహోత్సవం) కార్యక్రమ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని వనంలో స్వామి ఉత్సవమూర్తికి అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకార్చనలు, భజనలు చేపట్టారు. స్వామి వన మహోత్సవం సందర్భంగా స్వామి ఉత్సవమూర్తులతో భక్తులు నృత్యాలు చేపట్టారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీకి ఓడీఎఫ్++ అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షన్ -2023లో భాగంగా బహిరంగ మల, మూత్ర విసర్జన చేయని మున్సిపాలిటీలలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాలచే సర్వే నిర్వహించి, అట్టి బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేదించిన మున్సిపాలిటీలకు అవార్డు అందజేస్తుంది. అందులో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీకి ఓడీఎఫ్++ అవార్డుకు ఎంపికైంది.

